మనం
హైదరాబాద్
రంగారెడ్డి | మేడ్చల్
శుక్రవారం | 23 | అక్టోబర్ | 2026 పేజీలు: 6



## ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి
# రైల్ జన సంవాద్



చర్లపల్లి స్టేషన్ లో ప్రయాణికులతో ముఖాముఖి నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ..

భద్రత, పరిశుభ్రత, తాగునీరు, అదనపు రైళ్లపై ప్రయాణికుల సూచనలు..

పండుగల రద్దీకి 120 ప్రత్యేక రైళ్లతో 4 లక్షల మందికి అదనపు ప్రయాణ సదుపాయం..

2

# ఉప్పల్ అభివృద్ధికి వేగం పెంచాలి

## : ఎమ్మెల్యే బండారి

నాచారం, అక్టోబర్ 22 (మనం న్యూస్) నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.

2



# తెలంగాణ భవన్లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

## మాజీ మంత్రి కేటీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 22 ( మనం జిల్లా ప్రతినిధి): రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్  అధ్యక్షతన తెలంగాణ భవన్లో నిర్వహించిన సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి  హాజరయ్యారు.





ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలు, పార్టీ బలోపేతం, ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు



## పాల్గొన్న జిల్లా జిల్లా కలెక్టర్ మను చౌదరి

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పండుగ సయన్న ముదిరాజ్ జయంతి  వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వ వేడుకలుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  ఆకాంక్ష మేరకు కలెక్టర్ కార్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పండుగ సాయన్న ముదిరాజ్  చిత్ర పటానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులు  అర్పించారు.

3

# గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలి: తలసాని శ్రీనివాస్ యాదవ్



## నవంబర్ 6లోగా అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి..

*సికింద్రాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.*

2

# ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి 'రైల్ జన సంవాద్'

**చర్లపల్లి స్టేషన్ లో ప్రయాణికులతో ముఖాముఖి నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ..**

**భద్రత, పరిశుభ్రత, తాగునీరు, అదనపు రైళ్లపై ప్రయాణికుల సూచనలు..**

**పండుగల రద్దీకి 120 ప్రత్యేక రైళ్లతో 4 లక్షల మందికి అదనపు ప్రయాణ సదుపాయం..**





సికింద్రాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు రైల్వే స్టేషన్ లలో సౌకర్యాలను మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక ప్రచార కార్యక్రమం 6.0లో భాగంగా 'రైల్ జన సంవాద్', 'రైల్ యువ సంవాద్' కార్యక్రమాలను నిర్వహించింది. గురువారం చర్లపల్లి రైల్వే స్టేషన్ లో నిర్వహించిన జన సంవాద్ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రయాణికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు, సూచనలను తెలుసుకున్నారు. స్టేషన్ లలో భద్రత, పరిశుభ్రత, తాగునీటి సరఫరా, ప్రయాణికులకు అవసరమైన ఇతర సౌకర్యాలు, అదనపు రైళ్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రయాణికులు తమ అభిప్రాయాలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. వీటిని సానుకూలంగా పరిశీలించి, ప్రయాణికుల అనుభవాన్ని మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు రైల్వే శాఖ చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా జీఎం వివరించారు. ప్రస్తుత పండుగల సీజన్ లో గత వారంలోనే ముఖ్యమైన గమ్యస్థానాలకు సుమారు 120 ప్రత్యేక రైళ్లను నడిపి దాదాపు 4 లక్షల మంది అదనపు ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో పండుగల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక రైళ్ల నిర్వహణను కొనసాగిస్తామని పేర్కొన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ ల పునరాభివృద్ధి, రైళ్లు, స్టేషన్లలో పరిశుభ్రత మెరుగుదల, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్ ల ఏర్పాటు వంటి చర్యలను రైల్వే శాఖ నిరంతరం చేపడుతోందని వివరించారు. అనంతరం చర్లపల్లి రైల్వే స్టేషన్ను జీఎం తనిఖీ చేసి, ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. స్టేషన్ ఆవరణలోని



సర్క్యులేటింగ్ ఏరియాను పరిశీలించడంతోపాటు స్టేషన్ కు అనుసంధానంగా చేపడుతున్న అప్రోచ్ రోడ్డు పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికలను సమీక్షించారు. పండుగల నేపథ్యంలో స్టేషన్లో పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా చేపట్టిన భద్రతా చర్యలను కూడా పరిశీలించారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, నాందేడ్ డివిజన్ లలోని ప్రధాన రైల్వే స్టేషన్ లతో పాటు పలు ఇతర స్టేషన్ లలోనూ జన సంవాద్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డివిజనల్ రైల్వే మేనేజర్లు, అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు, సీనియర్ డివిజనల్ అధికారులు, స్టేషన్ మేనేజర్లు పాల్గొని ప్రయాణికులతో నేరుగా మాట్లాడారు. ప్రయాణికుల నుంచి సేకరించిన అభిప్రాయాలు, సూచనల ఆధారంగా రైల్వే సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్తో పాటు రైల్వే ప్రధాన కార్యాలయం, సికింద్రాబాద్ డివిజన్కు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుపై బీఆర్ఎస్ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలి: తలసాని శ్రీనివాస్ యాదవ్

**నవంబర్ 6లోగా అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు కావాలి..**



సికింద్రాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని మాజీ మంత్రి, సనత్నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం వెస్ట్ మారేడ్పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సనత్నగర్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు నవంబర్ 6వ తేదీ వరకు అవకాశం ఉన్నందున, అర్హులైన పట్టభద్రులను గుర్తించి ప్రక్రియను పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని సూచించారు. కాలనీలు, బస్తీలు అనే తేడా లేకుండా పట్టభద్రులు నివసించే ప్రతి ప్రాంతంలో పర్యటించి, ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని అన్నారు. ఓటరు నమోదు బాధ్యత ఎన్నికల కమిషన్ ఉన్నప్పటికీ, ఆశించిన స్థాయిలో కార్యక్రమం సాగడం లేదని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా కృషి చేయాలని కోరారు.

ఇటీవల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులను ఈ సందర్భంగా తలసాని అభినందించారు. ప్రజలతో మమేకమవుతూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో నామన శేషుకుమారి, కుర్మ హేమలత, కొలన్ బాల్ రెడ్డి, గుర్రం పవన్ కుమార్ గౌడ్, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ అభివృద్ధికి వేగం పెంచాలి: ఎమ్మెల్యే బండారి

**ఎంఎంసి కమిషనర్, ఇన్చార్జి జోనల్ కమిషనర్ తో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్చలు..**

**మౌలిక వసతుల కల్పన, పెండింగ్ పనుల పూర్తికి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి..**



నాచారం, అక్టోబర్ 22 (మనం న్యూస్) నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి పనులను వేగవంతం చేయడంపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయంలో ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ ఇన్చార్జి సంచిత్ గంగ్వార్ ను వేర్వేరుగా మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్లలో రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులతో సమీక్షించారు. ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ప్రతిపాదించిన, వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. మౌలిక వసతుల విషయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

**పాల్గొన్న జిల్లా జిల్లా కలెక్టర్ మను చౌదరి**

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పండుగ సయన్న ముదిరాజ్ జయంతి వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వ వేడుకలుగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు కలెక్టర్ కార్యాలయంలో పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల ను ఘనంగా నిర్వహించారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పండుగ సాయన్న ముదిరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి వారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ తెలంగాణ తొలి పోరాట యోధులు పండుగ సాయన్న ముదిరాజ్ భారత స్వతంత్రోద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర. పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవాడన్నారు. పండుగ సాయన్న 1860 నుండి 1900 వరకు జీవించి. 35-38 ఏళ్ల వయసులో చంపబడినాడు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా,



తెలంగాణ రాబిన్హుడ్ గా సుపరిచితుడు. ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశముఖ్ ల, అధికారుల, సంపన్నుల ఆస్తులను తీసుకొని, ఇవ్వకపోతే దోచుకుని పేదలకు పంచి రాబిన్హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టే పని పెట్టుకోలేదు.

పండుగ సాయన్న ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను, అధికారులను ప్రశ్నించి, వారిని ఎదిరించి, తన సొంత పాలనా వ్యవస్థను స్థాపించుకొని, ఒక సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడు. కానీ ఆధిపత్య శక్తులైన దేశముఖ్ లు, కరణంపటేళ్ళు, భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించారు. అలాంటి యోధుడు పండుగ సాయన్న పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవ అభినందనీయం అని అన్నారు,ఇలాంటి గొప్ప వ్యక్తి మన పండుగ సాయన్న జయంతి వేడుకలను అక్టోబర్ 22న ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, గుండ్ల పోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం అధ్యక్షులు జి రవి ముదిరాజ్ జిల్లాలో వివిధ హోదాలో ఉన్న అన్ని పార్టీల ముదిరాజ్ నాయకులు. మాజీ సర్పంచులు. మాజీ కౌన్సిలర్లు. మాజీ చెర్మెన్లు. అలాగే జిల్లా ముదిరాజ్ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముదిరాజ్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

# ఎల్లంపేట మున్సిపాలిటీగా ఏర్పడినా... ఫలితం శూన్యం

**పోటీ పడుతున్న సమస్యలు**

**పట్టించుకోని అధికారులు**

**సమస్యలను పరిష్కరించాలి అంటూ**

**కమిషనర్ కు విజ్ఞప్తులు**

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి): ఎల్లంపేట మున్సిపాలిటీగా పదోన్నతి పొందిన.. అభివృద్ధిలో మాత్రం వెనుకబడిందని చెప్పవచ్చు. ఎల్లంపేట మున్సిపాలిటీగా మారినప్పటి నుండి ఇప్పటికి ప్రస్తుత కమీషనర్ తో పాటు అంతకు ముందు ఇద్దరు కమీషనర్లు పని చేశారు. అయినా అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమేనని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలో పొంగి పొర్లుతున్న డ్రైనేజీలు.. పడకేసిన పారిశుద్ధ్యం.. తాగునీటి సమస్యలు విద్యుత్ దీపాలు లేని వైనం.. జోరుగా అక్రమ కట్టడాలు. ఇన్ని సమస్యలు ఉన్నా సమస్య ల పరిష్కారంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇద్దరు కమీషనర్లు చేయని పనిని ప్రస్తుత కమీషనర్ రెడ్డి గ్రామ కార్యదర్శులను బదిలీలు చేయడం తప్ప అభివృద్ధిలో అడుగు ముందుకు పడడం లేదని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి.

**గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడే బాగుండే**

గ్రామ పంచాయతీగా ఎల్లంపేట ఉన్నప్పుడే బాగుండేదని ఆ గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కారం అయ్యేవి అని పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీ గా మారినప్పటి నుండి ఎక్కడి సమస్యలు అక్కడే రాజ్యమేలుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో 23వ వార్డులో చెత్త పేరుకుపోయిన పత్రికలలో కథనాలు వచ్చేవరకు అధికారులలో చలనం లేదు అంటే ఇక్కడ పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. పారిశుద్ధ్యం పడకేసిన... డ్రైనేజీలు పొంగి పొర్లుతున్న.. మంచినీటి పైపులైన్లు పగిలిపోయిన పట్టించుకునే నాధుడే ఇక్కడ కరువయ్యారు. ఒకపక్క రాష్ట్ర ముఖ్యమంత్రే మంచి నీటిని కాపాడుకోవాలి అంటూ చెప్తున్నప్పటికీ ఇక్కడ మాత్రం అవేవీ పట్టించుకోరు. 24వ వార్డులో వాటర్ పైప్ లైన్ పదేపదే దెబ్బతిని మంచినీరు వృధాగా పోయిన అటు కమీషనర్ గాని ఇటు సిబ్బంది కానీ మాకేం పట్టనట్లుగా ప్రవర్తించడం చూస్తుంటే వారు తమ విధులను ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది.




**అక్రమ కట్టడానికి**
**కూల్చి వెయ్యమంటే సీజ్ చేశారు.**

ఎల్లంపేటలో అక్రమంగా నిర్మాణం సాగుతున్న అరుణ గోదాంను కూల్చివేయాలి అంటూ కోటు ఆదేశాలిచ్చినా అక్కడి కమీషనర్ మాత్రం సీజ్ చేసి చేతులు దులుపుకున్నారు. మళ్లీ వారం రోజులు గడిచిందో లేదో సదరు గోదాం మళ్లీ ఓపెన్ అయింది. పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారడంతో గోదాం ను మళ్లీ ఓపెన్ చేశారు అంటూ జోరుగా ఆరోపణలు ఉన్నాయి. ఎల్లంపేట మున్సిపాలిటీలో ఒకసారి ఏసీబీ దాడులు జరిగి టౌన్ ప్లానింగ్ స్థాయి అధికారి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అధికారులలో భయం కూడా లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది.

**ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి**

ఎల్లంపేట మున్సిపాలిటీకి ఇటీవల కొత్తగా వచ్చిన కమీషనర్ కృష్ణారెడ్డి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. డ్రైనేజీలు పొంగి పొర్లుతున్న పారిశుద్ధ్యం పడకేసిన జోరుగా అక్రమ కట్టడాలు వెలిసిన నాకేం పట్టనట్లుగా కమిషనర్ వ్యవహరించడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలి**

పరిపాలన సౌలభ్యం కోసం గ్రామపంచాయతీలకు మున్సిపాలిటీలుగా పదోన్నతి కల్పించిన ప్రభుత్వం ఇక్కడ పూర్తిస్థాయి సిబ్బందిని నియమించకపోవడం వల్ల అభివృద్ధిలో వెనుక పడుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్న కార్యదర్శుల నే వినియోగించుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి ఏ ఆశయం కోసం గ్రామపంచాయతీలను మున్సిపాలిటీగా తీర్చిదిద్దో ఆ ఆశయాలు నెరవేరాలంటే కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీలకు సరిపడా సిబ్బందిని నియమించాలని స్థానికులు కోరుతున్నారు.



# మేడ్చల్ డిపోలో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ డిపో పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుండి ఒంటిగంట వరకు కి డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ పరిమళ తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా మేడ్చల్, పరిసర ప్రాంతాల ప్రజలు, ప్రయాణికులు ఆర్టీసీ బస్సులకు సంబంధించిన సమస్యలు, బస్సుల రాకపోకల్లో ఇబ్బందులు, బస్సు సౌకర్యాలపై తమ అభిప్రాయాలు, ఫిర్యాదులను నేరుగా డిపో మేనేజర్ దృష్టికి తీసుకురావచ్చు అని పేర్కొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఫిర్యాదులు, సమస్యల కోసం 9959226152 ఈ ఫోన్ నెంబర్ ద్వారా తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్టీసీ సేవలకు సంబంధించిన తమ సమస్యలను తెలియజేయాలని డిపో మేనేజర్ పరిమళ కోరారు.

# పండగల సాయన్న జయంతి వేడుకలు

## చేవెళ్లలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య, ప్రజాప్రతినిధులు

చేవెళ్ల, అక్టోబర్ 22(మనం న్యూస్) : పండగల సాయన్న జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం నాడు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండగల సాయన్న విగ్రహానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పలువురు ప్రముఖులు పాల్గొని పండగల సాయన్నకు నివాళులర్పించారు...



## ఫ్యామిలీ లాంజ్ యాక్సెస్ కార్డును ప్రారంభించిన పేటీఎం

హైదరాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) : పేటీఎం(వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ భాగస్వామ్యంతో భారతదేశంలో తొలి ఫ్యామిలీ లాంజ్ యాక్సెస్ రూపే క్రెడిట్ కార్డును ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జీవితకాలం ఉచితంగా లభించే ఈ కార్డుపై అర్హత కలిగిన పేటీఎం యూపిఐ ఖర్చులపై 2 శాతం వరకు, పే టీఎం ట్రావెల్ బుకింగ్లు, పే టీఎం గోల్ కొనుగోళ్లపై 5 శాతం వరకు రివార్డులు లభిస్తాయన్నారు. ఏడాదికి గరిష్ఠంగా 12 ఉచిత విమానాశ్రయ లాంజ్ సందర్శనలతో పాటు, ఒక్కోసారి నలుగురు కుటుంబ సభ్యులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆసక్తి గలవారు పేటీఎం యాప్లో క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.



# గూడ్స్ రైలు కింద పడి యువకుడి మృతి

## మార్కాపురానికి చెందిన 24 ఏళ్ల దావీదు మృతి.. మృతుడి ఫోన్ నంబర్ ఆధారంగా గుర్తింపు..

సికింద్రాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) చర్లపల్లి - ఘట్ కేసర్ రైల్వే మార్గంలో గూడ్స్ రైలు కింద పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన బచలకూరి దావీదు (24) ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులకు అందిన సమాచారం ప్రకారం.. దావీదు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. స్వగ్రామంలో పనులు లేక హైదరాబాద్ కు వచ్చిన అతను, అక్కడి నుంచి కోరుట్లకు వెళ్లి ఐదు రోజుల పాటు పని చేశాడు. అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్లేందుకు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. మద్యపాన అలవాటు కూడా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం 5.15 గంటల సమయంలో చర్లపల్లి - ఘట్ కేసర్ మధ్య అప్ లైన్ లో వెళ్తున్న పీఎస్ఎన్హెచ్ గూడ్స్ రైలు కింద పడి మృతి చెందినట్లు లోకో పైలట్ సమాచారం అందించారు. సికింద్రాబాద్ డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్ ద్వారా సమాచారం అందడంతో సికింద్రాబాద్ ఎస్హెచ్ఓ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్హెచ్సీ 583 ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుడి ఫోన్ నంబర్ ఆధారంగా అతని వివరాలను గుర్తించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బంధువులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి కారణాలపై దర్యాప్తు కొనసాగుతోంది.

# ఈ కలయిక ఎందుకోసం...

## మాజీ మంత్రిమల్లారెడ్డి ఇంటికి మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి.. రాజకీయంగా హాట్టాపిక్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసమే ఈ కలయికన ?

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి ): ఆ ఇద్దరు వేరువేరే పార్టీ నేతలు.. గతంలో వీరు ఒకే పార్టీలో ఉన్నప్పటికీ రాజకీయ మనస్పర్ధాలతో ఒకరు కాంగ్రెస్ కండువా కప్పుకోగా మరొకరు బీఆర్ఎస్ లోనే ఉండి ఎమ్మెల్యేగా గెలిచిన నేత.. అదేనండి ప్రస్తుత ఎమ్మెల్యే మల్లారెడ్డి.. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లు ఎమ్మెల్యే మల్లారెడ్డి బిఆర్ఎస్ లో ఉండగా మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. మొన్నటి వరకు ఎడమొహం పెడమొహంగా ఉన్న ఈ ఇద్దరు నేతలు కలవడం హాట్ టాపిక్ గా మారింది. ఇది ఎమ్మెల్సీ ఎన్నికల స్టంటా... లేక మరి ఏమైనా కారణాలు ఉన్నాయో అర్థం కాలేదు కానీ ఇద్దరు బడా నేతలు కలవడంపై మేడ్చల్ లో హాట్ టాపిక్ గా మారింది. మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ఇంటికి మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్రెడ్డి రాకతో స్థానిక రాజకీయాల్లో ఆసక్తికర చర్చ... గతంలో రాజకీయంగా పరస్పర విభేదాలు ఉన్న ఇద్దరు నేతలు కలవడం వెనుక అసలు



కారణాలేమిటన్న మిలియన్ ప్రశ్నగా మారింది. ఇద్దరు నేతల భేటీతో స్థానిక రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా ఊహాగానాలు మొదలయ్యాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోనే ఈ సమావేశం జరిగిందా? అన్న సందేహాలు రాజకీయ పరిశీలకుల మదిలో వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సూచనతోనే సుధీర్రెడ్డి, మల్లారెడ్డి ఇంటికి వెళ్లారంటూ రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నట్లు ప్రచారం సాగుతుంది అయితే, ముఖ్యమంత్రి పంపించారనే ప్రచారానికి సంబంధించి అధికారికంగా ధ్రువీకరణ ఉందా? అన్నది స్పష్టత రావాల్సి ఉంది....

కేవలం మర్యాదపూర్వక భేటీనా? లేక ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన రాజకీయ వ్యూహంలో భాగమా?..ఇద్దరు నేతల మధ్య ఏదైనా రాజకీయ అవగాహన కుదిరిందా? అన్న కోణంలోనూ చర్చలు...ఈ భేటీపై ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఆసక్తి నెలకొంది...అసలు ఈ సమావేశం వెనుక ఉన్న అంతరంగం ఏమిటి? రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటాయన్నది వేచి చూడాలి.



# చేవెళ్ల చైర్పర్సన్ కు జన్మదిన శుభాకాంక్షలు

## హృదయపూర్వక శుభాకాంక్షలు.. తెలిపిన ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, అక్టోబర్ 22(మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మున్సిపాలిల్ చైర్పర్సన్ శ్రీమతి సమత దేవర వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య చైర్ పర్సన్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా....సమత దేవర వెంకటరెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందిస్తూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆకాంక్షించారు.

# అందుబాటులోకి ఫార్ములా రైడ్ గేమ్

**గూగుల్ ప్లే, యాప్ స్టోర్లో డౌన్లోడ్కు సిద్ధం**

**భారత్లో అభివృద్ధి చేసిన రేసింగ్ గేమ్.. వేగం, వ్యూహాలు, కెరీర్ ప్రోగ్రెషన్, రియల్టైమ్ మల్టీప్లేయర్ ప్రత్యేకతలు**




హైదరాబాద్,అక్టోబర్ 22(మనం న్యూస్) : హైదరాబాద్కు చెందిన 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ (అఖిఉ: 540874) రూపొందించిన మొబైల్ రేసింగ్ గేమ్ 'ఫార్ములా రైడ్' అందుబాటులోకి వచ్చింది. గూగుల్ ప్లే, యాపిల్ యాప్ స్టోర్లలో విడుదలైన ఈ గేమ్ను విడుదల చేసిన మార్కెట్లలో డౌన్లోడ్ చేసుకోవచ్చని సంస్థ వెల్లడించింది. అత్యంత వేగవంతమైన రేసింగ్తో పాటు వ్యూహాత్మక గేమ్ప్లే, కెరీర్లో ముందుకు సాగే అవకాశాలు, రియల్టైమ్ మల్టీప్లేయర్ పోటీలను ఈ గేమ్లో పొందుపరిచారు. సాధారణ గేమింగ్ను ఇష్టపడేవారితో పాటు రేసింగ్ గేమ్స్పై ఆసక్తి ఉన్నవారికి కూడా వినూత్న అనుభూతిని అందించేలా దీనిని రూపొందించారు. భారత్లోనే అభివృద్ధి చేసిన గేమింగ్ ఉత్పత్తులను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లకు పరిచయం చేయాలనే సంస్థ లక్ష్యంలో ఫార్ములా రైడ్ విడుదల మరో కీలక ముందడుగుగా నిలిచింది.

**ఆటగాళ్లకు మెరుగైన అనుభూతి అందిస్తాం: ఎల్.ఎం. శంకర్**

ఫార్ములా రైడ్ విడుదల తమ సంస్థకు గర్వకారణమని 7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్.ఎం. శంకర్ తెలిపారు. భారత్ నుంచి ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందగల వినూత్నమైన గేమింగ్ అనుభవాలను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వేగవంతమైన రేసింగ్, వ్యూహాలు, కెరీర్ ప్రోగ్రెషన్, రియల్టైమ్ మల్టీప్లేయర్ వంటి అంశాలతో గేమ్ను రూపొందించామని చెప్పారు. ఆటగాళ్ల నుంచి వచ్చే అభిప్రాయాలకు అనుగుణంగా భవిష్యత్తులో కొత్త ఫీచర్లు, కంటెంట్ను అందించే అవకాశాలున్నాయని తెలిపారు. భారత్తో పాటు అంతర్జాతీయ మార్కెట్లలోని ఆటగాళ్లకు ఈ గేమ్ను పరిచయం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

**7సీస్ ఎంటర్టైన్మెంట్ గురించి**

7సీస్ ఎంటర్టైన్మెంట్ లిమిటెడ్ హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న డిజిటల్ గేమ్స్, ఇంటరాక్టివ్ కంటెంట్ అభివృద్ధి, ప్రచురణ సంస్థ. మొబైల్, పీసీ, వెబ్ ప్లాట్ఫామ్ల కోసం సొంత గేమింగ్ ఉత్పత్తులను రూపొందిస్తోంది. గేమ్ డిజైన్, సాఫ్ట్వేర్ అభివృద్ధి, యానిమేషన్, నాణ్యతా పరీక్షలు, ప్రచురణ, కృత్రిమ మేధస్సు ఆధారిత కంటెంట్ తయారీ వంటి విభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# తోటి ఉద్యోగి కుటుంబానికి పోలీసుల ఆర్థిక భరోసా..

**మృతుడు హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2.83 లక్షల ఆర్థిక సహాయం అందజేత.**



కుషాయిగూడ, అక్టోబర్ 22 (మనం న్యూస్): తోటి ఉద్యోగి మరణంతో విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు కుషాయిగూడ ట్రాఫిక్ పోలీసులు, బ్యాచ్మేట్స్ మానవత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ బి. పెంటయ్య కుటుంబానికి మొత్తం రూ.2,83,500 ఆర్థిక సహాయాన్ని అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని జవహర్నగర్ పరిధి బాలాజీనగర్, శివాజీనగర్కు చెందిన బి. పెంటయ్య (50) హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన 2022 ఆగస్టు 15 నుంచి మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో 2026 ఆగస్టు 31న ఉదయం సుమారు 7 గంటలకు అనారోగ్య సమస్యలతో తన నివాసంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఏఎస్ రావునగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు. పెంటయ్య కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతో కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సమిష్టిగా రూ.1,14,500 సేకరించగా, ఆయన బ్యాచ్మేట్స్ రూ.1,69,000 అందించారు. ఈ రెండు మొత్తాలు కలిపి మొత్తం రూ.2,83,500 నగదును మృతుడి భార్య బి. రాజమణికి వారి నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.




# ఆరోగ్యమే మహాభాగ్యం

**సమతా వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం**

**మున్సిపల్ సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు - ఆరోగ్యంపై అవగాహన**

చేవెళ్ల, అక్టోబర్ 22(మనం న్యూస్): చేవెళ్ల మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ సిబ్బంది ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఎక్స్పర్ట్ (గీఖ్ఫట్ట) సూపర్ స్పెషాలిటీ ఈ-క్లినిక్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.

ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది అనే సంకల్పంతో మున్సిపల్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించగలరని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, కో-ఆప్షన్ సభ్యుడు పరిన్ ఖదీర్ పాషా, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి, కవాడి రాజా వర్ధన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రెడ్డి శెట్టి సాయి, సచిన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోగులకు అండగా ముదిరాజ్ నాయకులు

**పండుగ సాయన్న జయంతి పురస్కరించుకొని చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ**

చేవెళ్ల, అక్టోబర్ 22(మనం న్యూస్): పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని చేవెళ్లలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ముదిరాజ్ నాయకులు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, వారికి అండగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో తెలుగు శ్రీనివాస్ ముదిరాజ్, ఊరడి విజయ్ ముదిరాజ్, తెలుగు విజయ్ ముదిరాజ్, బంటు జనార్దన్ ముదిరాజ్, బంగారు శివ ముదిరాజ్, మున్నెగారి వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, ఊరడి చరణ్ ముదిరాజ్, కడమంచి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులకు అవగాహన సదస్సు

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి): పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించేందుకు మేడ్చల్ మండలం, రైలాపూర్ రైతు వేదికలో రైతు అవగాహన సదస్సు ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ , మేడ్చల్ సిబ్బంది, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సిములు యాదవ్ పాలకవర్గ సభ్యులు రేగు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సదస్సులో పత్తి కొనుగోలు ప్రక్రియ, రైతులు పాటించాల్సిన నిబంధనలు మరియు కొనుగోలుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.





## వ్యవసాయ ఆవిష్కరణల్లో పయనీర్కు వందేళ్లు

హైదరాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) : ప్రపంచ విత్తన రంగంలో అగ్రగామి, వైలర్ సంస్థకు చెందిన పయనీర్ సంస్థ వ్యవసాయ ఆవిష్కరణల్లో వందేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందని వైలర్ సంస్థ ఏపీఏసీ వ్యూహాత్మక కార్యక్రమాల విభాగం అధిపతి రాబర్ట్ కాన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ భారత్లో 54 ఏళ్లకు పైగా రైతులకు సేవలందిస్తున్న ఈ సంస్థ, 70కి పైగా దేశాల్లో కోటి మందికి పైగా రైతులతో కలిసి పనిచేస్తోందని తెలిపారు. తెలంగాణలో మొక్కజొన్న, రాజస్థాన్లో సజ్జ, ఉత్తరప్రదేశ్లో ఆవాలు, బిహార్లో వరి రైతులకు అధిక దిగుబడులు, వ్యవసాయ లాభదాయకత పెంపులో తోడ్పడుతోందని తెలిపారు. పయనీర్కు 130కి పైగా పరిశోధనా కేంద్రాలు, 3 వేల మందికి పైగా శాస్త్రవేత్తల బలం ఉందన్నారు. వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. 1926లో తొలి హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను మార్కెట్లోకి తీసుకువచ్చిన పయనీర్, భవిష్యత్తులోనూ వ్యవసాయ ఆవిష్కరణలను కొనసాగించనుందని పేర్కొన్నారు.



## పూడూరులో ఆవుకు విజయవంతంగా శస్త్రచికిత్స

**గొంతులో ఇరుక్కుపోయిన ఆలుగడ్డను తొలగించిన పశువైద్యులు**

మేడ్చల్, అక్టోబర్ 22: ( మనం జిల్లా ప్రతినిధి): మేడ్చల్ సర్కిల్ పరిధి పూడూరు-కిష్టాపూర్ డివిజన్ పూడూరు గ్రామంలో బచ్చు సుధాకర్ రెడ్డి అనే పాడి రైతుకు చెందిన ఆవు గొంతులో ఇరుక్కుపోయిన ఆలుగడ్డను పశువైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి బయటకు తీశారు.వివరాల్లోకి వెళితే.. పాడి రైతు బచ్చు సుధాకర్ రెడ్డికి చెందిన ఆవు ఇటీవల ఆలుగడ్డలు తినడంతో ఒక ఆలుగడ్డ గొంతులో ఇరుక్కుపోయింది.దీంతో ఆవు పశుగ్రాసం తినడానికి,నీళ్లు తాగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది.ఈ విషయాన్ని గమనించిన రైతు గ్రామ వెటర్నరీ వైద్యుల దృష్టికి తీసుకెళ్లారు.దీంతో పశువైద్యులు డాక్టర్ కర్వేడిమూర్తి,డాక్టర్ కురుమూర్తి ఆవును పరిశీలించి ఈసోఫాగోటమీ శస్త్రచికిత్స నిర్వహించి గొంతులో ఇరుక్కుపోయిన ఆలుగడ్డను విజయవంతంగా బయటకు తీశారు.ఆవుకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించి,దాని ప్రాణాలను కాపాడిన పశువైద్యులకు పాడి రైతు బచ్చు సుధాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శంకర్ రెడ్డి,గణేష్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వమే మా బాధ్యత.. నిరాశ్రయుడికి పోలీసుల అండ

**దిక్కుతోచని స్థితిలో ఉన్న వ్యక్తికి భరోసానిచ్చిన చిలకలగూడ పోలీసులు.. సురక్షిత సంరక్షణ కోసం యాప్రాల్లోని ఆశ్రమానికి తరలింపు**



సికింద్రాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్) ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం. దిక్కుతోచని స్థితిలో రోడ్డుపై ఉన్న ఓ నిరాశ్రయుడికి భరోసానిస్తూ చిలకలగూడ పోలీసులు మానవతా విలువలను చాటుకున్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి ఆపన్నహస్తం అందించి, అతని భద్రతకు భరోసా కల్పించడం ద్వారా పోలీసుల విధి కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాదని నిరూపించారు. గురువారం పద్మారావు నగర్ లోని ఎస్పీ కాలేజీ ఎదురుగా ఉన్న ఫుట్ పాత్ పై సుమారు 45 ఏళ్ల వయసున్న సాగర్ కుమార్ గుప్తా అనే వ్యక్తి నిస్సహాయ స్థితిలో ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. అతని పరిస్థితిని గమనించిన వారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన చిలకలగూడ పోలీసులు అక్కడికి చేరుకుని అతనితో మాట్లాడేందుకు ప్రయత్నించారు. అయితే, తన పూర్తి వివరాలు, కుటుంబ నేపథ్యం, నివాస చిరునామాను స్పష్టంగా చెప్పలేని స్థితిలో అతను ఉండటంతో పోలీసులు అతని పరిస్థితిని అర్థం చేసుకుని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. చిలకలగూడ ఇన్స్పెక్టర్ వి. రామకృష్ణ తన పెట్రోలింగ్ సిబ్బందితో కలిసి అతని భద్రతకు ప్రాధాన్యమిచ్చారు. రోడ్డుపై నిరాధారంగా వదిలేయకుండా, అతనికి తగిన సంరక్షణ, ఆశ్రయం లభించాలనే ఉద్దేశంతో యాప్రాల్ లోని 'సెకండ్ ఛాన్స్ ఫౌండేషన్' కు సురక్షితంగా తరలించారు. కష్టాల్లో ఉన్న వ్యక్తికి సాయం చేయాలంటే అతని వివరాలు, పరిచయాలు తెలియాల్సిన అవసరం లేదని, మానవత్వంతో స్పందించే హృదయం ఉంటే చాలని పోలీసుల ఈ చర్య చాటిచెప్పింది. సమాజంలో నిస్సహాయుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని, ఆపదలో ఉన్నవారిని నిర్లక్ష్యం చేయకుండా వారికి అండగా నిలవాలని ఈ ఘటన సందేశమిస్తోంది. చిలకలగూడ పోలీసుల మానవీయ స్పందనపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పేదల హక్కుల కోసం పోరాడిన యోధుడు పండుగ సాయన్న: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**సామాజిక న్యాయం, సమానత్వ సాధనే ఆయనకు నిజమైన నివాళి..**



తార్నాక, అక్టోబర్ 22 (మనం న్యూస్) అన్యాయాలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం కృషి చేసిన పండుగ సాయన్న జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని గురువారం తార్నాకలోని మల్కాజిగిరి మున్సిపల్ ప్రధాన కార్యాలయం (ఎంఎంసీ)లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజంలోని పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి, వారి హక్కుల సాధన కోసం పండుగ సాయన్న సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన చొరవ స్ఫూర్తిదాయకమన్నారు. పండుగ సాయన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పేదల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో వివక్షకు తావులేకుండా సమానత్వం, సామాజిక న్యాయం పరిఢవిల్లేలా పనిచేయడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

**బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చిన మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి**



షాబాద్, అక్టోబర్ 22 (మనం న్యూస్): షాబాద్ మండలం మన్ మరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఎర్రవల్లి శివకుమార్ ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.లక్ష నగదు అందజేశారు. శివకుమార్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు గౌడ్, మధుకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణ రెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పండుగల సాయన్నకు బిజెపి బీజేవైఎం నాయకులు ఘన నివాళి

**చేవెళ్లలో జయంతి కార్యక్రమం.. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు**

చేవెళ్ల, అక్టోబర్ 22(మనం న్యూస్): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మున్సిపాలిటీ కేంద్రంలోని పండగల సాయన్న విగ్రహానికి బీజేపీ, బీజేవైఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి పాల్గొని పండగల సాయన్నకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు పండగల సాయన్న సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.